PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 107 | 29 బుధవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు

- మైనర్లు, నేరచరిత లేని వారిని వదిలేయండి
- విద్యార్థులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశం

**న్యూఢిల్లీ,జూలై28ప్రజా సీమ:**
పరీక్ష పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో అరెస్టయిన విద్యార్థుల విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

...మిగతా 2 లో...



## నీట్ నిరసన ఉద్యమకారులకు ఊరట...

- కేసులు ఎత్తేసిన బీహార్, అస్సాం ప్రభుత్వాలు

**న్యూఢిల్లీ,జూలై28ప్రజా సీమ:**
నీట్ యూజీ పరీక్షల వ్యవహారంలో ఆందోళనలు చేపట్టిన విద్యార్థులు, నిరసనకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీ ఊరట లభించింది. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదైన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని అస్సాం, బిహార్ ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం కూడా త్వరలోనే ఇదే బాటలో నడవనుందని సమాచారం.ఈ అంశంపై కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులతో చర్చించిన కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు స్పష్టమైన హామీ ఇచ్చారు.

...మిగతా 2 లో...



# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

- ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చకున్న ఆస్ట్రాజెనెకా ఇండియా
- దేశంలోనే మొదటి ప్రెసిషన్ అంకాలజీ పరిశోధనకు ఒప్పందం
- సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్న ఫార్మా సంస్థ

**అమరావతి, జూలై 28 పజా సీమ:**
కాన్సర్ రంగంలో జన్యుపరమైన పరిశోధనల ద్వారా వైద్య చికిత్సలను అందించేందుకు వీలుగా కీలకమైన ముందడుగు పడింది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానాన్ని ప్రారంభించేందుకు వీలుగా అంతర్జాతీయ ఫార్మాసుటికల్, బయో టెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆస్ట్రాజెనెకా ఇండియా ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్స్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో వైద్యారోగ్యశాఖ- ఆస్ట్రాజెనెకా ఇండియా సంస్థల ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేశారు. రిలయన్స్‌కు చెందిన స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూఆర్‌పఐ సంస్థలతో కలిసి ఆస్ట్రా జెనెకా ఇండియా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించేందుకు ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఊపిరితిత్తులు, రొమ్ము కాన్సర్ రోగుల కోసం అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ చేసేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్ సెంటర్‌ను ఆస్ట్రా జెనెకా ఏర్పాటు చేయనుంది. అమరావతి క్వాంటం వ్యాలీ- ఆస్ట్రా జెనెకా ఇండియా భాగస్వామ్యంతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నారు.

...మిగతా 2 లో...



## భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

- రీసర్వేకు కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- నిర్ధేశిరచిన గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం
- ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ గ్రామసభలు నిర్వహించాలి

**హైదరాబాద్,జూలై28పజా సీమ:**
: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూదార్ గుర్తింపు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో పురోగతి, ప్రజల స్పందన, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, సర్వే అధికారులతో మీక్షించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసిన 2,240 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం కొనసాగుతోందన్నారు.

...మిగతా 2 లో...

## దమ్ముంటే లోకేశ్ సవాల్ స్వీకరించండి

**విశాఖపట్నం,జూలై28ప్రజా సీమ:**



వైసీపీ నేతలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ విసిరిన సవాల్‌ను వైసీపీ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే స్వీకరించాలన్నారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావాలని జగన్, వైసీపీకి ఛాలెంజ్ చేశారు. జగన్, ఆయన టీంకు బుద్ధి లేదని.. ప్రజలకు మంచి చేస్తున్నా కూడా విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రి అయ్యాకే.. విద్యారంగంలో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారని.. పెనుమార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. లోకేశ్‌ను వైసీపీ నేతలు రాజీనామా చేయమనడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన కుటుంబాలను వైసీపీ నేతలు అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు మెండుగా వస్తున్నాయన్నారు. ఏపీ బ్రాండ్‌ను చెడగొట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇదే పద్ధతిలో వైసీపీ వెళ్తే.. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి 11 సీట్లు కూడా రావని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# పార్లమెంట్ వ్యూహాలపై ప్రధాని దిశానిర్దేశం

- కీలక బిల్లలుపై ఎన్‌డిఎ ఎంపిలతో మోడీ చర్చ
- ఎన్‌డిఎ పక్ష ఎంపిలతో మంగళ్ మిలన్ భేటీ



**న్యూఢిల్లీ,జూలై28ప్రజా సీమ:**
పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న కీలక బిల్లులు, విపక్షాల వ్యూహాన్ని ఎదుర్కోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రధాని మోడీ విస్తృతంగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని కూటమి ఎంపీలకు ప్రధాని మోదీ సూచించారు. సమావేశంలో ప్రధానంగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన 'పబ్లిక్ ఎగ్జామి నేషన్స్ (సవరణ) బిల్లు-2026' ఆమోదంపై వ్యూహాన్ని ఖరారు చేశారు. పేపర్ లీక్‌లు, మాల్‌ప్రాక్టీస్‌లను అరికట్టేందుకు ఈ బిల్లులో కఠిన నిబంధనలు ప్రతిపాదించారు.



## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

- రాష్ట్రంలో అమలుకు సన్నాహాలు
- 1000 మీా మార్డుల ఏర్పాటుకు కేంద్రం సహకారం
- రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం ఉండేలా చర్యలు

**అమరావతి, జులై 28 ప్రజా సీమ:**
ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చు.రాల శాఖ సహకారం ఎంతో అవసరం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఢిల్లీలో కేంద్ర పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషితో పాటు శాఖ ఉన్నతాధికారులను వరుసగా కలిశారు.

...మిగతా 2 లో...

## పెదపెంకి అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలపై పవన్ కళ్యాణ్ అసంతృప్తి

**అమరావతి, జులై 28 ప్రజా సీమ:**



పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని పెదపెంకి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత పనుల బిల్లులను వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెదపెంకి గ్రామంలో నిర్మించిన కొన్ని సిమెంట్ రోల్లడైంది. క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా సంబంధిత ాటు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెదపెంకిలో చేపట్టిన రోడ్లు, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పెదపెంకిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ బాధ్యతలను స్థానిక శాసనసభ్యులు కూడా తీసుకోవాలని సూచించారు.



## రూ.2000 కోట్ల విలువైన భూమిని జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తాం

- ఉప సభాపతి,అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ చైర్మన్ కె.రఘురామకృష్ణ రాజు

**అమరావతి,జులై 28 ప్రజా సీమ:**
విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గంలో దాదాపు రూ.2000 కోట్లు విలువ చేసే 174.43 ఎకరాల భూమిని బ్యాంకుల జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తామని ఉప సభాపతి మరియు అసెంబ్లీ ఫిరాటీ హాల్లో ఆయన అధ్యక్షతన ఫిర్యాదుల కమిటీ సమావేశం జరిగింది.అనంతరం అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉ ప్రమాదం ఏర్పడిందన్నారు

...మిగతా 2 లో...

# అమరావతిలో జెనోమిక్ సొల్యూషన్ సెంటర్

మొదటిపేజీ తరువాయి

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ , నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ , ఆధునిక జన్యుచికిత్సా విధానాల్ని వినియోగించి కాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి శరీర తత్వానికి అనుగుణంగా చికిత్స అందించేలా ఈ ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ అంకాలజీ విధానం ఉపకరించనుంది. ఊపిరితిత్తుల కాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఎక్స్ రే ఆధారిత వ్యవస్థను ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనుంది. తద్వారా రోగులను వేగంగా స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ సేవలు అందటం తో పాటు ఎలాంటి జాప్యం లేకుండా చికిత్స చేసేందుకు వీలుగా మార్గం సుగమం కానుంది. వైద్య రంగంలో పరిశోధనలకు క్వాంటంవ్యాలీ సేవలు ప్రజలందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలను తీసుకురావటమే ఈ ఒప్పందం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఫార్మా, బయో టెక్నాలజీ రంగాల్లో క్వాంటం పరిశోధనలు జరగాల్సి ఉందని సీఎం సూచించారు. కాలుష్యం లాంటి బాహ్య కారణాల వల్ల కూడా ప్రమాదకరమైన కాన్సర్ బారిన పడుతున్నారని... ముందే గుర్తించి చికిత్సలు అందించటం ద్వారా రోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. వైద్య రంగంలోని వ్యవస్థలు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో పనిచేయాలని సీఎం సూచించారు. ఏపీలో సంజీవని ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతీ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రికార్డులుగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వైద్యారోగ్య రంగంలో మరింత వేగంగా ట్రాన్సఫర్మేషన్ జరగాల్సి ఉందని తెలిపారు. కేన్సర్ తో పాటు ఇతర వ్యాధులపై కూడా అమరావతి క్వాంటం వ్యాలీ నుంచి విస్తృతంగా పరిశోధనలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ జి.సాయి ప్రసాద్, ఆస్ట్రాజెనెకా ఇండియా ఎండీ ఏ. ప్రవీణ్ రావు , స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థల ప్రతినిధులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నీట్ అరెస్ట్‌లపై సుప్రీం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

18 ఏళ్లలోపు మైనర్లు, అలాగే ఎలాంటి నేరచరిత్ర లేని విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి, వారిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని అత్యున్నత న్యాయస్థానం తన తాత్కాలిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై దేశవ్యాప్తంగా సాగిన నిరసనల సమయంలో, విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, దౌర్జన్యాలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటనలకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా, అత్యున్నత న్యాయస్థానం పోలీసుల తీరును తప్పుబట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిర్దోషులపై అతిక్రమణలు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టం ఊరుకోదు, తన పని తాను చేసుకుపోతుంది' అని ధర్మాసనం హెచ్చరించింది. ఈ ఘటనలపై 'స్వతంత్ర విచారణ' జరగాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. 'బాధ్యులను తేల్చనప్పుడు, విచారణకు అర్థమే లేదు' అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు తెలుపడం పౌరుల ప్రాథమిక హక్కు అని అత్యున్నత కోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలపై న్యాయం కోరుతూ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న తరుణంలో, వారిపై బలాన్ని ప్రయోగించడం సరికాదని కోర్టు భావించింది. ఈ ఆందోళనల సమయంలో విద్యార్థులపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, గాయపడిన పోలీసుల రక్షణ, వారి భద్రతా పరికరాల గురించి కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని కోర్టు పేర్కొంది. శాంతిభద్రతల నిర్వహణ అనేది ద్వితీయ ప్రాధాన్యం కాకూడదని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా వివిధ సందర్భాల్లో జరుగుతున్న నిరసనల సమయంలో శాంతిభద్రతల నిర్వహణకు, అల్లర్లను అదుపు చేయడానికి సంబంధించి ఒకే విధమైన ప్రొటోకాల్ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు వేర్వేరుగా ప్రవర్తించడం సరికాదని, నిర్దిష్ట నియమావళి ఉండాలని సూచించింది.

# నీట్ నిరసన ఉద్యమకారులకు ఊరట...

మొదటిపేజీ తరువాయి

అస్సాం, బిహార్ తరహాలోనే రాజస్థాన్‌లోనూ విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని తెలిపినట్లు సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ వెల్లడించారు. మరోవైపు విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థలో సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని అస్సాం హోం శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. జులై 26 సాయంత్రం 6 గంటల వరకు నమోదైన 5 కేసుల్లో అరెస్టైన 13 మందిని త్వరితగతిన సమీక్షించి విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా నిరసనల్లో పాల్గొన్న అభ్యర్థులు లేదా విద్యార్థులపై భవిష్యత్తులో ఎలాంటి చట్టపరమైన చర్యలు ఉండబోవని అస్సాం హోమ్ అండ్ పొలిటికల్ డిపార్ట్‌మెంట్ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రభుత్వాల ఈ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులు, వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్సీసీఎఫ్) ఎండీ అనీస్ జోసఫ్‌ని కలిసి రాష్ట్రంలో 1000 "మీమార్టు" ల ఏర్పాటుపై తగిన సహకారం కోరుతూ ఎంఓయూ చేసుకున్నారు. అనంతరం కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ శాఖ జాయింట్ సెక్రటరీ రవిశంకర్, పాలసీ అండ్ ఎఫ్సీఐ జాయింట్ సెక్రటరీ శిఖాని కలిశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మనోహర్ సీఎంఆర్ సేకరణ, స్టీమ్ రైస్ పంపిణీ, మీ మార్టుల ప్రారంభం, రాష్ట్రం నుంచి విదేశాలకు ఎగుమతులు వంటి అనేక అంశాలను చర్చించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక పాయింట్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం విక్రయాలను చేపడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రివర్యుల వద్ద మనోహర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావల్సిన అనుమతులు, సహకారం, పెండింగ్ నిధుల విషయాలను ప్రత్యేకంగా మంత్రివర్యుల ముందుంచారు. రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల వసతి గృహాల్లో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో స్టీమ్ రైస్ వాడకం ద్వారా అందుతున్న నాణ్యమైన భోజనంపై సానుకూలత ఉందని, దీన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేసి పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని ఓ జిల్లాలో మొదలుపెట్టేలా అనుమతి ఇవ్వాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రివర్యుల నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు మనోహర్ తెలిపారు. బియ్యం సంచులపై ఆర్ఎఫ్ఐడీ ను ముద్రించడం ద్వారా అక్రమ రవాణా అరికట్టడానికి దోహదపడుతుందని, దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో అమలు చేయడానికి అనుమతి ఇవ్వాలన్నారు. రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం అందిస్తే, ప్రజా పంపిణీలో మంచి ఫలితాలు ఉంటాయని, దీన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న నిధులను విడుదల చేయాలని కోరారు. అలాగే వివిధ అంశాలపై కేంద్ర మంత్రివర్యులతో సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మనోహర్ వెంట పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు ఉన్నారు.

# పార్లమెంట్ వ్యూహాలపై ప్రధాని దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి

నేరస్థులకు గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 కోట్ల జరిమానా విధించడంతో పాటు, కేసుల వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించినట్లు సమావేశంలో చర్చించారు. ఇక భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను కూటమి ఎంపీలకు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వివరించారు. భారత ఎగుమతుల పెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల విస్తరణలో ఈ ఒప్పందాలు కీలకంగా మారాయని ఆయన పేర్కొన్నారు. మత్స్యశాఖకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, భవిష్యత్ కార్యాచరణపై కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వివరించారు. మత్స్యకారుల ఆదాయం పెంపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఎగుమతుల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన ఎంపీలకు వివరించారు. మరోవైపు, జులై 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసనపై పోలీసు చర్యను ప్రశ్నిస్తూ సభను అడ్డుకుంటున్న విపక్షాలకు తగిన రీతిలో సమాధానం ఇవ్వాలని ఎన్డీయే నిర్ణయించింది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు, పీయూష్ గోయల్, రాజీవ్ రంజన్ సింగ్‌తో పాటు ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఎంపీలు పాల్గొన్నారు.

# భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణంలో రీ-సర్వే కీలక ఘట్టం

మొదటిపేజీ తరువాయి

ఈ రీసర్వేపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు, భూ యజమానులకు వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. రీ-సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలు వ్యక్తం చేసే సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని మంత్రి గారు ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి దశలో ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచించారు. రీ-సర్వే పనులను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, వారానికోసారి పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా భావించి అంకితభావంతో పనిచేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన లక్ష్యాల మేరకు రీ-సర్వేను విజయవంతంగా పూర్తి చేసి, భూ వివాదాల్లేని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. నక్షా లేని 373 గ్రామాల్లో కూడా రీసర్వే చురుకుగా సాగుతోందని వీలైనంత త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో అధికారులు సర్వేకు వెళ్లినప్పుడు ముందుగానే పట్టాదారులకు విధిగా నోటీసులు ఇవ్వాలని అదేవిధంగా ఆ గ్రామంలో ప్రభుత్వ భూములకు మార్కింగ్ చేయాలని గ్రామకంఠం హద్దులను నిర్ణయించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు సంతృప్తి చెందేలా సర్వే చేపట్టాలని ఏది చేసినా ప్రజా కోణంలోనే చేయాలని అన్నారు.

# రూ.2000 కోట్ల విలువైన భూమిని జప్తు నుంచి కాపాడేందుకు కృషి చేస్తాం

మొదటిపేజీ తరువాయి

.ఏపి రిఫ్రాక్టరీస్ సంస్థ భూములు మరియు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆర్-కార్డులు(రీహాబిలిటేషన్ కార్డులు) అంశాలపై అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన ఫిర్యాదుల కమిటీ సమావేశంలో సభ్యులందరితో కలిసి చర్చించామని పేర్కొన్నారు.దీనిపై ఆగస్టు మొదటి వారంలో ఉన్నతాధికారులు,బ్యాంకర్లతో మరోసారి ఫిర్యాదుల కమిటీ సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామనన్నారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు,కొణతాల రామకృష్ణ,గురజాల జగన్ మోహన్,విష్ణు కుమార్ రాజు తో కలిసి అసెంబ్లీ భవనంలోని ఆయన చాంబరులో మీడియా నిర్వహించారు.ఈమీడియా సమావేశంలో అసెంబ్లీ ఫిర్యాదుల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ రిఫ్రాక్టరీస్ సంస్థ దివాలా తీయడంతో జాతీయ రహదారి-16 కి ఆనుకుని ఉన్న విలువైన భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.పరిశ్రమల ఏర్పాటు కోసం ఇచ్చిన భూమిని జప్తు చేసుకునేందుకు చేపడుతున్న ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నామన్నారు.అదే విధంగా స్టీల్ ప్లాంట్ కు భూములిచ్చిన వారి పునరావాసం కోసం ఇచ్చిన ఆర్-కార్డులకు సంబంధించి 1203 మందికి రెగ్యులరైజేషన్ పెండింగ్ లో ఉంచారని వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నామని శ్రీనివాసరావు చెప్పారు. ఇంకా ఈసమావేశంలో కమిటీ సభ్యులు మరియు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, గురజాల జగన్ మోహన్,విష్ణు కుమార్ రాజు పాల్గొన్నారు.

# మంథని సీహెచ్‌సీలో 24 గంటల ప్రసూతి పీడియాట్రిక్ సేవలు

## -ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యుల నియామకం

## ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలి

## -జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ విజ్ఞప్తి

ప్రజా సీమ::

మంథని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో ఇకపై 24 గంటల పాటు ప్రసూతి, చిన్నపిల్లల వైద్య సేవలు నిరం తరాయంగా అందు బాటులో ఉండను న్నాయని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ వెల్లడిం చారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఇటీవల నిర్వహించిన వైద్యుల నియా మకాల్లో భాగంగా మంథని సీహెచ్‌సీకి ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులను నియ మించినట్లు ఆయన తెలిపారు.వారిలో డా. మామిడిపల్లి స్రవంతి గైనకా లజిస్ట్‌గా, డా. గుంట మౌనిక అనస్తీషియా స్పెష లిస్ట్‌గా, డా. నరేష్ పీడియాట్రిషన్‌గా నియమితులయ్యారని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ గారు తెలిపారు.ఈ నియామకాలతో మంథని సీహెచ్‌సీలో ప్రసూతి సేవలు, నవజాత శిశువులు చిన్నారులకు అవసరమైన వైద్య సేవలు ఇకపై ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని సూపరింటెండెంట్ పేర్కొన్నారు.మంథని నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెరుగైన వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన, ఉచిత వైద్య సేవలను పొందాలని డా. కె. శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.



# నేడు అంతర్జాతీయ పులుల దినోత్సవం

## -పులుల సంరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్యోద్దేశ్యం

## -భారతదేశంలో ప్రస్తుతం మొత్తం 58 టైగర్ రిజర్వ్ ఫారెస్టులు ఉన్నాయి

పజా సీమ:

అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జూలై 29న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. పులుల సంరక్షణపై అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపబడుతుంది. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరిగిన పులుల సంరక్షణ సమావేశంలో ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం ప్రకటించబడింది. పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందుకోవడం ఈ దినోత్సవ ముఖ్యోద్ధేశ్యం.2017: ఏడవ అంతర్జాతీయ పులుల దినోత్సవం నాడు ప్రపంచవ్యాప్తంగా భారతదేశం, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలతోపాటు పులులు లేని దేశాలైన ఇంగ్లాండ్, యునైటెడ్ స్టేట్స్ లో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనేకమమంది వారివారి సోషల్ మీడియా ప్రొఫైల్ ఫోటోలను తొలగించడం ద్వారా అంతర్జాతీయ పులుల దినోత్సవంకు తమ మద్దతును ప్రకటించారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ రేంజర్ల ద్వారా "డబుల్ టైగర్స్" ప్రచారం జరిగింది. దీని గురించి అవగాహన పెంచడానికి అనేక కంపెనీలు డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తో భాగస్వామ్యం అయ్యాయి. భారతదేశంలో ప్రతి నాలుగు సంవత్సరాలకు అడవి పులుల సంఖ్యను లెక్కిస్తారు. పులుల సంఖ్య 2006లో 1411, 2010లో 1,726 ఉండగా 2014లో 2226కి పెరిగింది. 2018 నాటికి 2,967 పులులు ఉన్నట్లు అంచనా వేశారు.భారతదేశంలో అధికారికంగా లెక్కించిన తాజా పులుల సంఖ్య 3,682. ప్రపంచంలోని మొత్తం అడవి పులులలో ఇది దాదాపు 75 శాతం. 2022లో నిర్వహించిన అఖిల భారత పులుల అంచనా ప్రకారం దేశంలో గరిష్ఠంగా 3,682 పులులు ఉన్నట్లు తేలింది. ఇది ప్రపంచంలోనే అత్యధికం.కొత్త గణన ప్రస్తుతం




దేశవ్యాప్తంగా 2026 పులుల అంచనా సర్వే కొనసాగుతోంది. దీని పూర్తి అధికారిక ఫలితాలు వెలువడాల్సి ఉంది.భారతదేశంలో ప్రస్తుతం మొత్తం 58 టైగర్ రిజర్వ్ ఫారెస్టులు ఉన్నాయి.

# సంపాదకీయం

## చీఫ్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే దాట్ల సమీక్షా సమావేశం

ప్రజా సీమ:

మురమళ్ళ శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ల తో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ మధ్య ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టులను వర్కులను సమీక్షించారు. అదేవిధంగా ఇంకా నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టు లు ప్రభుత్వంతో మాట్లాడి సాధించుకోవాల్సిన ప్రాజెక్టులపై చర్చించారు.



## రైల్వేల్లో చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

-- రూ.5 లక్షల విలువైన 13 ల్యాప్‌టాప్‌లు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం

వివరాలు వెల్లడించిన కడప రైల్వే సిఐ సుధాకర్ రెడ్డి

కడప, జూలై 28(ప్రజాసీమ): రైళ్లలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వరుస ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.5 లక్షల విలువైన 13 ల్యాప్‌టాప్‌లు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు కడప రైల్వే సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు.అరెస్టయిన నిందితుడు పిన్నం రాజశేఖర్ (40), పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు పట్టణం, రామాలయం వీధికి చెందిన వారని తెలిపారుమొదటిసారి జరిగిన ఘటన సంబంధించి జూలై 24న రైలు నంబర్ 12793 రాయలసీమ ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో ప్రయాణిస్తున్న సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్‌కు చెందిన హెచ్‌పీ ఎలైట్‌బుక్ 840 ల్యాప్‌టాప్ ఉన్న బ్యాగ్‌ను గుర్తుతెలియని వ్యక్తి అపహరించాడు. ఈ ఘటనపై జూలై 27న కడప రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. రెండో ఘటన సంబంధించిజూన్ 7/8 తేదీల్లో రైలు నంబర్ 17215 మచిలీపట్నం--ధర్మవరం ఎక్స్‌ప్రెస్ బి-5 కోచ్‌లో బెర్త్ నంబర్ 13లో ప్రయాణిస్తున్న డాక్టర్ సుగ్నాన్ బందారు నిద్రిస్తున్న సమయంలో ల్యాప్‌టాప్ బ్యాగ్‌ను దొంగిలించారు. అందులో ఉన్న ఆసుస్ ల్యాప్‌టాప్, శామ్‌సంగ్ గెలాక్సీ ఏ15 మొబైల్ ఫోన్, నగదు తదితర వస్తువులు కలిపి సుమారు రూ.27 వేల విలువైన ఆస్తి చోరీకి గురైంది. మూడో ఘటన సంబంధించి జూలై 21/22 తేదీల్లో ఇదే రైలు బి-2 కోచ్‌లో బెర్త్ నంబర్ 26లో ప్రయాణిస్తున్న సోంపల్లి రేవంత్ నిద్రిస్తున్న సమయంలో ఆసుస్ ఆర్‌ఓజీ ల్యాప్‌టాప్, ఐఫోన్ మొబైల్ ఫోన్ ఉన్న బ్యాగ్‌ను దొంగిలించినట్లు తెలిపారు.చోరీకి గురైన ఆస్తి విలువ సుమారు రూ.20 వేలు అని తెలిపారు.సాంకేతిక ఆధారాలతో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.తిరుపతి రైల్వే సబ్ డివిజన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ శ్రీనివాస ఆచారి పర్యవేక్షణలో, కడప రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి సూచనల మేరకు కడప రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ కె. సునీల్ కుమార్ రెడ్డి, కడప రైల్వే రక్షణ దళం ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, యర్రగుంట్ల రైల్వే రక్షణ దళం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, వారి సిబ్బంది కలిసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి సాంకేతిక ఆధారాలను వినియోగించి జూలై 28 సాయంత్రం 6 గంటలకు కడప రైల్వే స్టేషన్ రెండో ప్లాట్‌ఫారంపై నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.దర్యాప్తులో కడప రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక కేసుతో పాటు యర్రగుంట్ల రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు చోరీ కేసుల్లో కూడా ఇతడే నిందితుడిగా నిర్ధారించారు. అతని వద్ద నుంచి రూ.5 లక్షల విలువైన 13 ల్యాప్‌టాప్‌లు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం నిందితుడిపై రాజమండ్రి, విజయవాడ, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు రైల్వే పోలీస్ స్టేషన్లలో మొత్తం 20 చోరీ కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు.నిందితుడి అరెస్టు, చోరీ సొత్తు స్వాధీనం ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాన్ని తిరుపతి రైల్వే సబ్ డివిజన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ శ్రీ శ్రీనివాస ఆచారి అభినందించారు.

### ప్రయాణికులకు సూచనలు:

రైళ్లలో ప్రయాణించే సమయంలో తమ విలువైన వస్తువులను ఎల్లప్పుడూ జాగ్రత్తగా సంరక్షించుకోవాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని యర్రగుంట్ల రైల్వే పోలీసులు ప్రయాణికులకు సూచించారు.




## పెనుమర్తిలో వైభవంగా 'ఇంటింటికి తెలుగుదేశం'సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజా సీమ:

కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని పెనుమర్తి గ్రామంలో మంగళవారం 'ఇంటింటికి తెలుగుదేశం' కాప్రతి ఇంటినీ సందర్శించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో సాధించిన పుంపత్రాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాల పురోగతిని ప్రజలకు వివరించారు. ?ఈ సందర్భంగా పిల్లి అనంత లక్ష్మి దంపతులు మాట్లాడుతూ, నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు తో పాటు పలువురు స్థానిక నాయకులు, క్లస్టర్ కన్వీనర్లు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రొద్దుటూరు లో నైట్ పెట్రోలింగ్





ప్రొద్దుటూరు జూలై 28:

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా నైట్ పెట్రోలింగ్ ఎస్ ఐ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రతి రోజు విస్తృతంగా నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని ఇందులో భాగంగా ప్రొద్దుటూరు లో కూడా నిర్వహిస్తున్నామని ఎస్ ఐ తెలిపారు. తాళాలు వేసిన ఇళ్ల వద్ద ప్రత్యేక నిఘా, అనుమానితులు, పాత నేరస్తులపై పర్యవేక్షణ, మొబైల్ చెక్ డివైస్‌లతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే లాడ్జిల్లో తనిఖీలు చేపట్టి, బస చేస్తున్న వారి వివరాలు పరిశీలిస్తూ అక్రమ కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగిస్తున్నామన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్య నిర్వాహణకు సమగ్ర ప్రణాళిక.

కమీషనర్ శ్రీనివాస విశ్వనాథ్

పారిశుధ్య కార్మికుల మస్టర్ రోల్ స్వీయ పరిశీలన

కార్మికులను, సిబ్బందిని వార్డులు, సచివాలయం వారీగా మ్యాప్ చెయ్యాలని ఆదేశం

త్వరలో పట్టణ పరిధిలో ఉన్న వర్తక వ్యాపారస్థులతో సమావేశం

ప్రొద్దుటూరు జూలై 28 ప్రజా సీమ:

ప్రొద్దుటూరు పురపాలక సంఘం కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మంగళవారం సైకిల్ సవారి చేసారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో రోడ్లు, డ్రైన్స్, చెత్త ఉన్న పలు ప్రాంతాలను తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. చికెన్, మటన్, హోటల్స్, టీ దుకాణాలను తనిఖీ చేసారు. చిరు వ్యాపారస్థులు, తోపుడు బళ్ళు యజమానులతో మాట్లాడారు. వ్యాపార కేంద్రాల్లో, అంగల్లో డస్ట్ బిన్స్ లేకపోవడన్ని గుర్తించారు. శ్రీరాములుపేటలో డ్రైన్స్ ద్వారా మురుగు రోడ్స్ మీదకు రావడన్ని గమనించారు. దీనికన్నా ముందు ఉదయాన్నే 5 గంటలకు కార్మికుల మస్టర్ రోల్స్ తనిఖీ చేసి ఫస్ట్ డివిజను పరిధిలో ఉన్న పారిశుధ్య కార్మికులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రొద్దుటూరులో పారిశుధ్య నిర్వాహణ మెరుగుపర్చుడానికి పలు



సూచనలు చేశారు. శానిటేషన్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడానికి కార్మికులను ప్రాంతాల వారీగా మ్యాప్ చేసి శానిటేరి సిబ్బందిని పర్యవేక్షించమని ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా కమీషనర్ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రొద్దుటూరు ప్రజలు ప్రశంసించేలా మార్పు చూస్తారని, ఆసుపత్రి యాజమాన్యంతో,వర్తక వ్యాపారస్థులతో, తోపుడు బళ్ళు, హోటల్స్, టీ, కూరగాయలు, మటన్, చికెన్ దుకాణం యజమానులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ సమర్ధవంతంగా జరగడానికి వారి సహాయ సహకారాలు తీసుకుంటామని కమీషనర్ అన్నారు. అనంతరం అన్నా కాంటీన్ ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.

## జిల్లాలో పొదుపు మహిళల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ ముంతాజ్ బేగం డిమాండ్

కడప జూలై 28 ప్రజా సీమ:

కడప జిల్లాలో లక్షలాది మంది పొదుపు సంఘాల మహిళలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి మహిళలకు న్యాయం చేయాలని ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) జిల్లా కార్యదర్శి షేక్ ముంతాజ్ బేగం డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పొదుపు సంఘాల మహిళలు స్వయం ఉపాధి, కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వైద్య ఖర్చుల కోసం రుణాలు తీసుకుని ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మహిళల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదన్నారు.ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ హామీని వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి మహిళ ఖాతాలో ప్రతి నెలా రూ.1,500 జమ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పొదుపు సంఘాల మహిళలకు సంబంధించి ప్రకటించిన రుణ మాఫీ, వడ్డీ మాఫీ హామీలను కూడా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల రుణాల ఒత్తిడితో మహిళలు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆలస్యం వల్ల అదనపు వడ్డీ భారం పెరుగుతోందని తెలిపారు.ఇటీవల అమలు చేస్తున్న పొదుపు మహిళల యాప్ కారణంగా అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, పదేపదే నమోదు చేయించడం, అనవసర ధ్రువీకరణలు, సర్వర్లు పనిచేయకపోవడం, అధికారుల వేధింపులు, గంటల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. యాప్‌లోని లోపాలను సరిదిద్ది, మహిళలను ఇబ్బంది పెట్టే అడ్డగోలు నమోదులు, అనవసర




తనిఖీలు, వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పొదుపు సంఘాల అసలు లక్ష్యం మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అభివృద్ధి అని, కానీ ప్రస్తుతం అమలవుతున్న విధానాలు మహిళలకు ఉపయోగపడటానికి బదులుగా మరిన్ని సమస్యలను సృష్టిస్తున్నాయని ఆమె విమర్శించారు. మహిళల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, సరళత ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

ఐద్వా ప్రధాన డిమాండ్లు:

సూపర్ సిక్స్ హామీలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.1,500 వెంటనే అమలు చేయాలి. పొదుపు సంఘాల మహిళలకు ప్రకటించిన రుణ మాఫీ, వడ్డీ మాఫీని తక్షణమే అమలు చేయాలి. పొదుపు మహిళల యాప్‌లోని సాంకేతిక లోపాలను వెంటనే సరిచేయాలి. అడ్డగోలు నమోదులు, అనవసర ధ్రువీకరణలు, అధికారుల వేధింపులను నిలిపివేయాలి.మహిళల సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి. పొదుపు సంఘాల మహిళలతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పొదుపు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ ముంతాజ్ బేగం హెచ్చరించారు

## కేంద్ర విద్యాలయ విద్యార్థులకూ 'తల్లికి వందనం'

. పిల్లి అనంతలక్ష్మి దంపతులకు మంత్రి నారా లోకేష్ హామీ

ప్రజా సీమ:

కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లి అనంత లక్ష్మి సత్తిబాబు దంపతులు విజయవాడలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ రూరల్ టీడీపీ ఇన్‌చార్జిగా నియమించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పిల్లి అనంతలక్ష్మి దంపతులు, ఇటీవల తమ నియోజకవర్గ ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన వినతులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, గతంలో 'అమ్మ ఒడి' ఫలాలు పొందిన కేంద్ర విద్యాలయ (కేంద్రీయ విద్యాలయ) విద్యార్థులకు ప్రస్తుతం 'తల్లికి వందనం' వర్తించడం లేదని, అర్హులైన ఆ విద్యార్థులకు కూడా పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, అధికారులతో మాట్లాడి అర్హులైన కేంద్ర విద్యాలయ విద్యార్థులందరికీ 'తల్లికి వందనం' అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజాదర్బార్‌లో వచ్చిన డ్రైనేజీ సమస్యపై స్పందించి, స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ సహకారంతో ఇప్పటికే పనులు ప్రారంభించినట్లు పిల్లి అనంతలక్ష్మి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో కూటమి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను వివరిస్తూ, సందర్శన వివరాలను తప్పనిసరిగా టీడీపీ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రజలు, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఎప్పుడైనా తనను నేరుగా సంప్రదించవచ్చని మంత్రి అనంతలక్ష్మి దంపతులకు స్పష్టం చేశారు.



# నారా లోకేష్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి







- డీఎస్సీలో అక్రమాలపై సీబీఐ చేత విచారణ జరిపించాలి
- ధ్వజమెత్తిన వైఎస్సార్సీపీ ముఖ్యనేతలు
- వైకాపా మహార్యాలీకి తరలివచ్చిన నిరుద్యోగులు,యువత

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీఎస్సీ-2025లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు వస్తున్న ఆరోపణలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లెలో భారీ ర్యాలీ నిర్వహించారు.సోమవారం మిషన్ కాంపౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది.ఈ ర్యాలీలో పార్టీ నాయకులు,యువజన,విద్యార్థి విభాగాల ప్రతినిధులు,కార్యకర్తలు,నిరుద్యోగ యువత,విద్యార్థులు,రైతులు పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేసి,డీఎస్సీ--2025 నియామక ప్రక్రియపై వ్యక్తమవుతున్న అనుమానాలు,అక్రమాల ఆరోపణలపై స్వతంత్రంగా సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,విద్యా కానుక,ఫీజు రీయింబర్స్‌మెంట్,వసతి దీవెన వంటి పథకాలను సకాలంలో అమలు చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లె శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగ యువత జీవితాలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాశాఖ మంత్రి లోకేశ్ డి.ఎస్.సి సక్రమ నిర్వహణలో విఫలమయ్యారని విమర్శించారు.మదనపల్లె సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామకాలు లక్షలాది కుటుంబాల ఆశలకు సంబంధించిన విషయమని అలాంటి ప్రక్రియపై ప్రజల్లో,అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నప్పుడు ప్రభుత్వం వాటిని నివృత్తి చేయాల్సింది పోయి తప్పించుకునే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు.రాయచోటి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను క్రమంగా బలహీనపరిచే పరిస్థితులు నెలకొంటున్నాయి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమయానికి పాఠ్యపుస్తకాలు అందడం లేదని,విద్యా కానుక,ఫీజు రీయింబర్స్‌మెంట్,వసతి దీవెన వంటి పథకాల అమలులో జాప్యం జరుగుతోంది.హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.మాజీ శాసనసభ్యులు రమేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని,పచ్చ మీడియా తప్పుడు రాతలతో ప్రజలను మభ్యపెట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయని,విజ్ఞులైన ప్రజలు ఇకపై కూటమి ప్రభుత్వాన్ని నమ్మరని,ఈ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మదనపల్లె మాజీ శాసనసభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.పరిశీలకురాలు అనీషా రెడ్డి మాట్లాడుతూ రైతులు,విద్యార్థులు,యువత సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు యలగచెర్ల శివప్రసాద్ రెడ్డి,విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిషోర్, హేమంత్ కుమార్,మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి,పరిశీలకులు జింకా చలపతి,డి .ఉదయ కుమార్, బాబ్జాన్,ఎస్ఈసి సభ్యురాలు షమీమ్ అస్లాం,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి కరీముల్లా,యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ఇర్ఫాన్,జడ్పిటిసి సి హెచ్ రామచంద్రా రెడ్డి,నాయకులు కేశవ రెడ్డి,వెంకట రమణా రెడ్డి,జయరామి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,కరుణాకర్ రెడ్డి,వెలుగు చంద్ర,రాధా కృష్ణ,రెడ్డి,ఆవుల మల్లికార్జున ,ప్రసాద్ బాబు,శ్రీనివాసులు, ఎన్.ఇర్ఫాన్ ఖాన్,ఈశ్వర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎస్.కె ఇర్ఫాన్,శీలం రమేష్,కొత్తపల్లి మహేష్,బీరంగి రేవతి,నక్కా రమాదేవి, పద్మజా రెడ్డి,శారదా రెడ్డి,శ్యామల, అపర్ణ,నాగమణి ,ధనలక్ష్మి, మంజుల, అమ్మాజాన్,బండపల్లి వెంకటరమణ, యూనస్,అనిల్ కుమార్ రెడ్డి,నాగరాజ రెడ్డి,శరత్ రెడ్డి,వేమా రెడ్డి,రమణ, నరసింహులు,బాలాజీ,రెడ్డి వీరే గౌడ్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్) బొమ్మిశెట్టి మధు,చరణ్,షేక్ జబి,ఈశ్వరయ్య,మాధవ రెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,ఆవుల విశ్వనాథ్ ,చీకలబైలు చంద్ర,చలపతి ,సత్తార్ ,ఫక్రుద్దీన్,తాళే సుబ్రహ్మణ్యం, సమద్,సాధిక్,షానవాజ్ మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైపీసీ విద్యార్థులకు సువర్ణ అవకాశం

- మిట్స్ వర్శిటీలో బి.టెక్ బయోఇన్ఫర్మాటిక్స్ కోర్స్
- ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026--27 విద్యా సంవత్సరానికి బి.టెక్ బయోఇన్ఫర్మాటిక్స్ కోర్సులో ప్రవేశాలు ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జీవశాస్త్రం,కంప్యూటర్ సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,డేటా సైన్స్ రంగాల సమ్మేళనంగా రూపొందించిన ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణ,బయోటెక్నాలజీ,ఔషధ పరిశోధన,జీనోమిక్స్,బయోలాజికల్ డేటా అనాలిటిక్స్ తదితర అభివృద్ధి చెందుతున్న రంగాల్లో విస్తృతమైన కెరీర్ అవకాశాలు లభిస్తాయన్నారు.బయాలజీ తోపాటు కంప్యూటర్ సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించేందుకు ఆధునిక ప్రయోగశాలలు,పరిశోధనా సదుపాయాలు,అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్యప్రణాళిక,ప్రాజెక్టులు,పరిశోధన,ఇంటర్న్‌షిప్‌లు,ఉన్నత విద్య మరియు కెరీర్ మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థులను భవిష్యత్తు అవకాశాలకు సిద్ధం చేస్తామని వివరించారు.మెరిట్ ఆధారిత ఫీజు రాయితీలు అని,ప్రతి సెమిస్టర్‌కు సాధారణ ఫీజు రూ.80,000 కాగా,విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రత్యేక ఫీజు రాయితీలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కోర్సులో ప్రవేశానికి 10o2 ఇంటర్మీడియట్‌లో బైపీసీ,ఎంబైపీసీ లేదా ఎంపీసీ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు అడ్మిషన్.మిట్స్.ఎసి.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని,మరిన్ని వివరాలకు 8712655132/8712655138 నంబర్లను సంప్రదించాలని,ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.



# గంజాయి స్మగ్లర్‌పై కఠినమైన పిట్ ఎన్‌డిపిఎస్ ప్రయోగం

- యువత జీవితాలతో చెలగాటమాడితే చర్యలు తప్పవు
- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ)**

: అన్నమయ్య జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు.మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యా లయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.కళాశాల విద్యార్థులే లక్ష్యంగా గుర్రంకొండకు చెందిన కలకడ ఆదిల్ అనే వ్యక్తి రహస్యంగా గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు.జైలుకు వెళ్లి వచ్చినా తీరు మార్చుకోకుండా పదేపదే నేరాలకు పాల్పడుతున్న కరుడుగట్టిన నేరస్థుడు కావడంతో,ఇతని కదలికలపై నిరంతరం నిఘా ఉంచేందుకు గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌లో సస్పెక్ట్ షీట్ నెంబర్ 111ను ఓపెన్ చేశామన్నారు.ఆదిల్ పై ఇప్పటివరకు 5 గంజాయి కేసులు నమోదయ్యాయని,గతంలో అతని నుంచి 28 కిలోల గంజాయిని పట్టుకున్నామని ఎస్పీ వివరించారు.ఇవే కాకుండా దొంగతనాలు,దాడులు,మహిళల పట్ల అసభ్య ప్రవర్తనకు సంబంధించి మరో 5 క్రిమినల్ కేసులు ఇతనిపై ఉన్నాయన్నారు.గంజాయి మత్తులో యువత దొంగతనాలు,దోపిడీల వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి నేరస్థుల వల్ల సమాజానికి పొంచి ఉన్న ముప్పును వివరిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపగా,ప్రభుత్వం ఆదిల్‌పై అత్యంత కఠినమైన పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్పీ తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు తరలిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో మాదకద్రవ్యాలు అమ్మినా,రవాణా చేసినా ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని ఎస్పీ హెచ్చరించారు.గంజాయి అమ్మకాలపై ప్రజలకు ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే డయల్-112కు గానీ,స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి,రాయచోటి డిఎస్పీ యం.ఆర్.కృష్ణ మోహన్,వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవ రెడ్డి,గుర్రంకొండ ఎస్.ఐ రవీంద్ర బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి





- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి
- 1వ వార్డులో ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాల మేరకు మంగళవారం మదనపల్లె నియోజకవర్గంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యం.షాజహాన్ భాషా ప్రారంభించారు.ఇందులో భాగంగా మంగళవారం మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు నందు టీడీపీ పట్టణ మాజీ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,టమోటో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాన్స్ రెడ్డెప్పల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఎమ్మెల్యేకి అపూర్వ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని,కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి,వాటి ద్వారా లబ్ధి పొందాలని సూచించారు.అదేవిధంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం యర్రబల్లి వెంకట రమణారెడ్డి,డాన్స్ రెడ్డెప్ప లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు పట్టణ అభివృద్ధికి,వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని స్పష్టం చేశారు.చిన్న పిల్లలు నుండి,వయోవృద్ధుల వరకు ప్రభుత్వం ద్వారా ఎన్నో ప్రయోజనాలు అందుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లంచం కేసులో హెడ్ కానిస్టేబుల్‌కు 7 ఏళ్ల జైలు శిక్ష

**ఫిర్యాదుదారుకు 3 లక్షలు పరిహారంగా కోర్టు ఆదేశం**

కడప, జూలై 28 (ప్రజా సీమ): కడప ఏసీబీ నమోదు చేసిన లంచం కేసులో నిందితుడైన హెడ్ కానిస్టేబుల్‌కు కర్నూలు ప్రత్యేక న్యాయస్థానం 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ మేరకు కర్నూలులోని ఎస్పీఈ అండ్ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి ఎన్. శ్రీవిద్య సోమవారం సి.సి. నెం.6/2022 కేసులో తీర్పు వెలువరించింది.కేసు వివరాల ప్రకారం, అప్పట్లో వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుంట్ల ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన శ్రీపతి దేవదానం (ప్రస్తుతం కొండాపురం మండలం తాళ్లప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్--382గా విధులు నిర్వహిస్తున్నారు) 2018 జనవరి 29న వాలసపల్లి గ్రామానికి చెందిన బి. పద్మావతి నుంచి రూ.9,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. ఆమె కుమారుడు రైల్వే పట్టాలపై మృతి చెందిన ఘటనకు సంబంధించి నమోదైన కేసులో ఎఫ్ఐఆర్ ప్రతులు, ఇన్‌క్వెస్ట్ నివేదిక, పోస్టుమార్టం నివేదిక, ఫైనల్ రిపోర్టు అందజేయడం, అలాగే మరణ పరిహారం పొందేందుకు అనుకూలంగా దర్యాప్తు నివేదిక నమోదు చేయడం కోసం ఈ లంచం తీసుకున్నట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది.విచారణ అనంతరం నిందితుడిని అవినీతి నిరోధక చట్టం--1988లోని సెక్షన్ 7 కింద దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా విధించింది. అలాగే సెక్షన్ 13(2) చదవవలసిన సెక్షన్ 13(1)(డి) కింద మరో 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో ప్రతి శిక్షకు ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది. రెండు శిక్షలు ఏకకాలంలో అమలులో ఉండాలని, మొత్తం రూ.3 లక్షల జరిమానా మొత్తాన్ని డిఫాక్టో ఫిర్యాదుదారుకు పరిహారంగా చెల్లించాలని గౌరవనీయ న్యాయస్థానం ఆదేశించింది.

# విద్యారంగానికి టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యత

- మెగా డీఎస్సీతో నిరుద్యోగ యువతకు భరోసా
- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆంధ్రప్రదేశ్ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్పూరి రమేష్ పేర్కొన్నారు.మంగళవారం టిడిపి రాజంపేట పార్లమెంటరీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ-2025 ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా భర్తీచేసి లక్షలాది నిరుద్యోగ యువత ఆశలను నెరవేర్చిందన్నారు.1994 నుంచి ఇప్పటివరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో మొత్తం 1,96,619 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధత మరోసారి స్పష్టమైందన్నారు.ఉపాధ్యాయుల కొరతను తగ్గించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు .అంతేకాకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,డిజిటల్ విద్య,స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు,విద్యార్థులకు ఆధునిక బోధన,ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు వంటి అనేక సంస్కరణలు అమలు చేస్తూ ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తోందన్నారు.విద్యే రాష్ట్ర అభివృద్ధికి పునాది అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ,ఒకవైపు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే మరోవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ముందుకు సాగుతోందన్నారు.మెగా డీఎస్సీతో వేలాది కుటుంబాల్లో ఆనందం నింపిన ప్రభుత్వం,రానున్న రోజుల్లో కూడా విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సంస్కరణలు తీసుకురావడానికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యులకే రాజేష్,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధికార ప్రతినిధి గండికోట గణేష్ బాబు,టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జే.దిలీప్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మనోహర్,హరి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

## గొల్లప్రోలులో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి.. సిబ్బందికి కమిషనర్ దివిజ సంపతి ఆదేశాలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు సానిటరీ సెక్రటరీలు సమర్థవంతంగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీమతి దివిజ సంపతి ఆదేశించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తమ తమ స్వర్ణ వార్డుల పరిధిలోని డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీధి విద్యుత్ దీపాల నిర్వహణలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఏమినిటీస్ సెక్రటరీలు వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.ప్రజల నుంచి పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణపై ఫిర్యాదులు వస్తే సంబంధిత సిబ్బందిపై నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని ఆమె హెచ్చరించారు.అనంతరం కమిషనర్ పట్టణంలోని 16, 17 వార్డుల్లో పర్యటించి పారిశుధ్య సిబ్బంది చేపడుతున్న డ్రైనేజీల పూడికతీత పనులను, వీధి విద్యుత్ దీపాల నిర్వహణ పనులను పరిశీలించారు. విధులు నిర్వహించే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు (సేఫ్టీ మెజర్స్) పాటించాలని సూచించారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.డి. అలీషా, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జి కె. రఘు ప్రసాద్, స్వర్ణ వార్డుల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## టిడిపి బలోపేతం,మైనార్టీల సంక్షేమమే ధ్యేయం

### - సియం చంద్రబాబుతో మైనార్టీ ముఖ్య నేతల కీలక భేటీ

మదనపల్లె (ప్రజా సీమ)

: మైనార్టీల సంక్షేమం,తెలుగుదేశం బలోపేతమే తమ ధ్యేయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు,మైనార్టీ వ్యవహారాల శాఖ సలహాదారు ఆహమ్మద్ షరీఫ్ తో కలిసి,న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూఖ్ సూచనల మేరకు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తఫా అహ్మద్,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,ఎపి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం,విద్య,ఉపాధి,ఉర్దూ భాషాభివృద్ధి,మైనార్టీ వర్గాల సామాజిక ఆర్థిక ప్రగతికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో వివరంగా చర్చించడం జరిగిందన్నారు.ఇందులో ముఖ్యంగా మదనపల్లెలో షాదీ మహల్ (ఉర్దూ ఘర్) పునరుద్ధరణ,మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి,మైనార్టీలకు అవసరమైన మౌలిక వసతులు,సంక్షేమ కార్య క్రమాలకు సంబంధించిన పలు ముఖ్య అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం,రాజకీయ అవకాశాలు కల్పించాలనే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లామని ఖాదర్ ఖాన్ తెలిపారు.మైనార్టీల సంక్షేమాన్ని రాజకీయ బాధ్యతగా భావిస్తూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు అండగా నిలుస్తూ,ప్రతి వర్గానికి సముచిత ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తోందని,మైనార్టీలు,కార్యకర్తలకు అండగా టీడీపీని మదనపల్లెలో అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## ఉపాధి కూలీలకు అందని వేతనం, ఇబందుల్లో కూలీలు

పుల్లంపేట ప్రజాసీమ:

మండలంలోని వి. బి. జి. రాం జి ఉపాధి కూలీలకు రెండు నెలలుగా కూలీ వేతనం అందకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారమునకు పదహారు వందలు రూపాయలు వచ్చే కూలీ ఆదివారం కూడా పని ఉండి చేసినట్లుయితే పంతొమ్మిది వందల రూపాయలు వచ్చే ఆవకాశముంది. కేంద్రప్రభుత్వం మునుపు ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యుద్ధప్రాతిపదికన వి. బి. జి రాం జి. గా మార్చింది. ఈ మార్పు వలన సిస్టమ్ మొత్తం మార్చాల్సిన పరిస్థితి నెలకొందనిఅధికారులు చేతులెత్తేస్తున్నారు.ఉపాధికూలీలు అధికారులను అడగలేని పరిస్థితిలో ఉన్నామని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎమ్. జి. ఎన్. ఆర్. ఇ. జి.ఎస్. ను వి. బి. జి. రాం. జి అని మార్చేందుకు చూపిన శ్రద్ధ ఉపాధికూలీలకు వేతనం పంపిణీ చేయుటలో చూపకపోవడం బాధాకరమని కూలీలు అంటున్నారు. ఒక వైపు అన్ని వస్తువుల ధరలు పెరిగిన నేపథ్యంలో రెండు నెలల క్రితం రోజుకు రెండువందలయాభై రూపాయలకు పైగా కూలీ వస్తుండడం కూడా ఇబ్బలకు కారణమని కూలీలు తెలిపారు.మండలస్థాయి ఉపాధి అధికారులు కూలీలు సక్రమంగా అందేలా చొరవ చూపాలని, కూలీ పెరిగేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమం పరుగులు

### కడప నగర టీడీపీ అధ్యక్షుడు పి. మన్సూర్ అలీ ఖాన్

కడప జూలై 28 (ప్రజాసీమ):

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంలో భాగంగా కడప నగర టీడీపీ అధ్యక్షుడు పి. మన్సూర్ అలీ ఖాన్ మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, హామీ ఇవ్వని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, అరాచకాలు, ప్రజలపై జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకులు సృష్టించిన వైఎస్సార్‌సీపీ పార్టీని ప్రజలు మరోసారి అధికారంలోకి రానీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాక్షస పాలనకు ప్రజలే చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

**రాయలసీమ అభివృద్ధి--సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం**

రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పి. మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయడంతో పాటు గండికోటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,484 కోట్లు కేటాయించామని చెప్పారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతపురంలో ఎస్‌ఏఈఎల్, ఏపీఎన్‌జీఈఎల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీ భారీ ప్రాజెక్టులు, కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్, తిరుపతిలో అపోలో టైర్స్, శ్రీ సిటీలో రాయల్ ఎన్‌ఫీల్డ్, ఎల్‌జీ, క్యారియర్ సంస్థల పెట్టుబడులు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతున్నాయని వివరించారు. పుట్టపర్తిలో డిఫెన్స్ సిటీ, ఏఎంసీఏ ఐదో తరం యుద్ధ విమానాల తయారీ కేంద్రం, టెస్టింగ్ ఫెసిలిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ హబ్, కడప జిల్లా కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ క్లస్టర్ ఏర్పాటు జరుగుతోందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో రిలయన్స్ సోలార్ ప్రాజెక్టు, కడపలో అదాని రెన్యూవబుల్ ఎనర్జీ, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సోలార్, విండ్ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, రాయలసీమకు సెమీకండక్టర్ల ఉత్పత్తి పరిశ్రమను తీసుకురావడం కూటమి ప్రభుత్వ ఘనత అని చెప్పారు.అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎన్‌టీఆర్ భరోసా కింద రూ.4,000, రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు సామాజిక పింఛన్లు, అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20,000, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ప్రతి విద్యార్థికి రూ.15,000, దీపం-2 కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. 269 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం, ఐదు లక్షల ఇళ్ల పంపిణీతో పాటు మరో ఐదు లక్షల ఇళ్ల సిద్ధం, గీత కార్మికులకు మద్యం షాపులు, వడ్డెరలకు మైనింగ్ లీజులు,




ఎన్‌టీఆర్ వైద్య సేవ, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం, మత్స్యకారులకు రూ.20,000 సాయం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీలకు వర్గీకరణ, ఎస్సీ--ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు, 6 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీ, అర్చకులు, ఇమామ్‌లు, మౌజన్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు, రైతులకు రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు, 175 నియోజకవర్గాల సమగ్రాభివృద్ధి, ఉచిత ఇసుక విధానం, గత ప్రభుత్వం నిలిపివేసిన 94 కేంద్ర పథకాలలో 85 పునరుద్ధరణ, గంజాయి--డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టాస్క్ ఫోర్స్, అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి, 2027 నాటికి పోలవరం పూర్తి, వెలిగొండ--హంద్రీనీవా ప్రాజెక్టుల పురోగతి, 36 సాగునీటి ప్రాజెక్టులకు ఇరిగేషన్ క్యాలెండర్, రూ.24 వేల కోట్లకు పైగా సాగునీటి ప్రాజెక్టుల వ్యయం, పల్లె పండుగ ద్వారా 8 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారుల అభివృద్ధి, గుంతలు లేని రహదారుల నిర్మాణం, రైతులకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలు, విద్యుత్ ఛార్జీల తగ్గింపు, ట్రూ-అప్ భారాన్ని ప్రభుత్వం భరించి ట్రూ-డౌన్ అమలు, దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం రాష్ట్రానికి రావడం వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## అన్నమయ్యలో రూ.245 కోట్ల కొరియన్ ఫుట్‌వేర్ తయారీ ప్రాజెక్టు





### - తాటిగుంటపల్లి ఇండస్ట్రియల్ పార్కును పరిశీలించిన కంపెనీ ప్రతినిధులు
### - పెట్టుబడులకు సంపూర్ణ సహకారం అందిస్తాం
### - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ)

: అన్నమయ్య జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చురుకుగా పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దక్షిణ కొరియాకు చెందిన బూయంగ్ కంపెనీ ప్రతినిధులతో స్పష్టం చేశారు .మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి దక్షిణ కొరియాకు చెందిన బూయంగ్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా కంపెనీ ప్రతినిధులతో కలిసి వాల్మీకిపురం మండల పరిధిలోని తాటిగుంటపల్లి ఇండస్ట్రియల్ పార్కును సందర్శించి,పరిశ్రమ స్థాపనకు అనువైన భూములను పరిశీలించారు.ఈ సమావేశంలో జిల్లా భౌగోళిక అనుకూలత,జాతీయ రహదారి అనుసంధానం,పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, విద్యుత్,నీటి లభ్యత,నైపుణ్యం కలిగిన మానవవనరులు,ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర అంశాలను కలెక్టర్ కంపెనీ ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు.పరిశ్రమ స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులు,ప్రభుత్వ శాఖల సమన్వయం,భూకేటాయింపు తదితర అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీఇచ్చారు.మంత్రి నారా లోకేష్ చొరవతో దక్షిణ కొరియాకు చెందిన బూయంగ్ కంపెనీ,ఎస్‌కేఐ కార్ప్ గ్రూప్‌తో కలిసి సుమారు రూ.245 కోట్ల పెట్టుబడితో మూడు దశల్లో ఎగుమతుల ఆధారిత ఫుట్‌వేర్ కాంపోనెంట్స్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది.ఈ పరిశ్రమలో షూ లేసులు,వెబ్బింగ్స్,ఇతర ఫుట్‌వేర్ ఉపకరణాలు తయారు చేసి అంతర్జాతీయ ప్రముఖ బ్రాండ్లకు సరఫరా చేయనున్నారు.ప్రాజెక్టు ప్రారంభ దశలో సుమారు 40 ఎకరాల భూమి అవసరమవుతుందని,భవిష్యత్తులో విస్తరణకు అవకాశం ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.వాయల్పాడు మండలం తాటిగుంటపల్లి ఇండస్ట్రియల్ పార్కును పరిశీలించిన అనంతరం అక్కడి మౌలిక సదుపాయాలు,పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న అవకాశాలపై కంపెనీ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.అంతకుముందు కలెక్టరేట్ కు విచ్చేసిన దక్షిణ కొరియా బుయాంగ్ కంపెనీ ప్రతి నిధులను కలెక్టర్,జేసి సాదరంగా ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సమావేశంలో బూయంగ్ కంపెనీ ప్రెసిడెంట్ డైరెక్టర్ రయాన్, బజోరియా గ్రూప్ ప్రెసిడెంట్ ఆనంద్ బజోరియా,సీఈఓ అమిత్ బజోరియా ,సీఎఫ్‌వో సుమిత్ కె.గోయంకా,వైస్ ప్రెసిడెంట్ గోపాల్ గోయంకా,మేనేజర్ సోనీ జైన్,వైస్ ప్రెసిడెంట్ ఆర్.సుందరరాజన ్,ప్రతినిధి ముత్తు, విజయవాడ ఎకనామిక్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి రంజిత్,ఏపీఐఐసీ ఉమ్మడి జిల్లా జోనల్ మేనేజర్ సురేష్,జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్,వాల్మీకి పురం తహసీల్దార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిపాలనలో సామర్థ్యమే విజయానికిపునాది: కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడజిల్లా(ప్రజా సీమ )

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించాలంటే పరిపాలనలో అన్ని స్థాయిల్లో సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ అన్నారు.విజయవాడ నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ మంగళవారం నిర్వహించిన కెపాసిటీ బిల్డింగ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. గ్రామస్థాయి సిబ్బంది నుంచి జిల్లా ఉన్నతాధికారుల వరకు అందరి నైపుణ్యాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు.జిల్లా ఆర్థిక వృద్ధిని 15 శాతం లక్ష్యంగా తీసుకుని గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో పాటు వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్థక రంగాల్లో విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు.ఇ-గవర్నెన్స్‌ను మరింత విస్తృతంగా అమలు చేసి ప్రభుత్వ సేవలను వేగవంతం చేయడంతో పాటు డిజిటల్ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్' లక్ష్యాల సాధనలో కెపాసిటీ బిల్డింగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.పేదరిక నిర్మూలనకు పి-4 కార్యక్రమాన్ని స్థానిక అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని, దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాల సాధనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో సీపీఓ పి. త్రినాథ్‌తో పాటు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు





ప్రజాసీమ

# ఏలేరు చివరి ఆయకట్టు భూముల వరకూ సాగు నీరందిస్తాం

**-ఏలేరు ఆయకట్టుకు సాగునీరు పంపిణీ ప్రణాళిక**

**-వర్షాలకై దేవుడికి పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తాం**

**కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడి**

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం ఏలేరు రిజర్వాయర్ సాగునీటి పథకం ఆయకట్టు పరిధి సాగు భూములు అన్నింటికీ రాబోయే రోజుల్లో చివరి ఆయకట్టు (టైల్ ఎండ్) వరకు సాగునీటిని అందించే ప్రణాళికలకు రూపకల్పన చేసామని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్లో మంగళవారం జరిగిన ప్రత్యేక సాగునీటి సలహా మండలి సమావేశం (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు -ఐఏబీ)లో ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు నీటి విడుదలపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని ఆయన వివరించారు. ఐఏబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు. ఆయన చెప్పిన పలు విషయాలు యధాతథంగా ఇలా ఉన్నాయి. గత నాలుగ నెలలుగా కాకినాడ జిల్లాలో ఎల్నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడంతో పాటు, గోదావరిలో కూడా నీటి మట్టం తగ్గుముఖం పట్టింది. ఈ పరిస్థితులను ధిగమించేందుకు రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి సూచనలు, ఆదేశాల మేరకు స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేశాం. ఏలేరు రిజర్వాయర్ కింద ఉన్న మొత్తం 53,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని ప్రజా ప్రతినిధులు కోరిన విధంగా నిర్ణయం తీసుకున్నాం. జలాశయంలో నీటి లభ్యత ఉన్నంత వరకు 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని సాగునీటి సలహా మండలి సమావేశంలో నిర్ణయించాం. విడుదల చేసే ఈ నీటి ద్వారా పిఠాపురం నియోజక వర్గంలోని 22,000 ఎకరాలతో పాటు, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల పరిధిలోని ఆయకట్టుకు కూడా సాగునీరు అందుతుంది. మొదట దిగువ స్థాయి (టైల్ ఎండ్)రైతులు నీటిని సద్వినియోగం చేసుకున్న తర్వాత, షెడ్యూల్ ప్రకారం పిఠాపురం, పెద్దాపురం తదితర సెక్షన్లలోని ఆయకట్టుకు పకడ్బందీగా నీటిని క్రమబద్ధీకరిస్తాం. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతు సోదరులు వీలైనంత వరకు నీటి వినియోగం తక్కువ గా ఉండే ఆరుతడి పంటలు (ఇరిగేటెడ్ డ్రై క్రాప్స్) వైపు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వరి నాట్లు వేసే రైతులు ప్రస్తుత రిస్క్‌ను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో నష్టపోకుండా ఉండేందుకు తప్పనిసరి గా పంటలకు భీమాను విధిగా చేసుకోవాలని స్పష్టం చేస్తున్నాం. గోదావరి నీటి లభ్యత ఆధారంగా పురుషోత్తపట్నం పంపుల ద్వారా ఏలేరుకు నీటిని మళ్లించి మెరుగైన నీటి యాజమాన్యం ద్వారా రైతుల సాగుకు ఇబ్బంది లేకుండా చూసేందుకు చర్యలను తీసుకుంటున్నాం. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ (పి.బి.సి) ద్వారా రమణక్కపేట, అమీనాబాద్ వంటి టేలాండ్ ప్రాంతాల రైతులకు నీటిని అందిస్తున్నాం. మిగిలిన కాల్వ పనులను కూడా త్వరలోనే పూర్తి చేసి చివరి ఆయకట్టుకు నీటి ఇబ్బంది లేకుండా చూస్తాం. నీటిని షెడ్యూల్ ప్రకారం విడుదల చేస్తూ, ఒక సెక్షన్‌కి ఇచ్చేటప్పుడు మిగతా షటర్లను మూసి వేసి దిగువ ప్రాంతాలకు సాగు నీరు సమర్థవంతంగా చేరేలా పర్యవేక్షిస్తాం.




అందుబాటులో ఉన్న నీటిని వృథా కాకుండా వాడు కోవడానికి సైంటిఫిక్ అప్రోచ్ పాటిస్తూనే, వర్షాల కోసం దేవుడికి పూజలు, ప్రార్థనలు కూడా నిర్వహించ నున్నాం. రైతుల ప్రయోజనం కోసం వరి పంట బీమా ప్రీమియం రూ.760 గా నిర్ణయించాం. దీని ద్వారా రైతులకు ఒక ఎకరాకు దాదాపు రూ. 38,000 వరకు పూర్తి బీమా నష్టపరిహారం లభిస్తుంది. బ్యాంకు రుణాలు ఉన్న రైతులకు బీమా ప్రీమియం సొమ్ము నేరుగా వారి ఖాతాల నుంచే ఆటో-డిడక్ట్ అవుతుంది. రుణం లేని రైతులు ఈ తక్కువ మొత్తాన్ని స్వయంగా చెల్లించి బీమాను పొందవచ్చు. ఈస్టర్న్ డెల్టా (తాళ్ళరేవు కాజులూరు) పరిధిలో మే 31నే నీటిని విడుదల చేశాం. చివరి ఆయకట్టు (టైల్ ఎండ్) వరకు నీరు అందేలా ఇరిగేషన్ శాఖతో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖలు కూడా పర్యవేక్షించేలా తగు ఆదేశాలు ఇస్తాం. ఓఎన్జీసీ, రిలయన్స్ వంటి సంస్థలు అనధికారికంగా నీటిని మళ్లిస్తున్నాయనే ఆరోపణలపై తనిఖీలు చేపట్టి, అనుమతి లేని డైవర్షన్లు ఉంటే వెంటనే అరికడతాం. ఉప ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు అందరి సహకారంతో రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ నిర్ణయాలను తీసుకున్నామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఇరిగేషన్ ఈఎన్సి కె.నరసింహ మూర్తి, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశంతో ప్రజలతో మమేకం





**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ ఆచారి వెల్లడి**

మదనపల్లె (ప్రజా సీమ)

: తెలుగుదేశం పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలతో మంగళవారం పట్టణంలోని 20వ వార్డు పరిధిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకు ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై మాట్లాడడం జరుగుతోందన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు,వారి సలహాలు,సూచనలు స్వీకరించి,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.జులై 27 నుంచి 45 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం సాధించిన సంక్షేమం,అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరిస్తూ,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ్,క్లస్టర్ ఇంచార్జ్ తాజ్ బాషా,పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి దాదాపీర్ ఖాన్‌వార్డు ప్రజలు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నిరుద్యోగుల భవిష్యత్తుకు భరోసా తెలుగుదేశం

**ఉనికి కోసమే వైకాపా ఆరాటం,,**

**టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

రాజంపేట,(ప్రజా సీమ):

డీఎస్సీ అంశంపై వైసీపీ నాయకులు రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలకు దిగుతున్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ విమర్శించారు. రాజంపేట టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయ, వాలంటీర్ ఉద్యోగాల భర్తీలో అధికార పార్టీ నాయకుల సిఫారసులకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నియామకాలను పూర్తిగా మెరిట్, పారదర్శకత ఆధారంగా నిర్వహించిందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ డిమాండ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాలు ఎప్పటినుంచో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకంతో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించి, కేవలం 148 రోజుల్లోనే పారదర్శకంగా నియామక ప్రక్రియ పూర్తి చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా సంస్కరణలు, ఉపాధ్యాయుల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసి, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి విద్యా రంగాన్ని బలోపేతం చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని రేవూరి వేణుగోపాల్ స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సుహేల్, నాయకులు చినెపల్లి హరీష్ రాయల్, రమేష్, కాశీ విశ్వనాథ్, హరి తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్**

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు.మంగళవారం బి.కొత్తకోట పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనకాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యస్.యం ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ముఖ్యంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నారని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని కొనియాడారు.రైతు సేవా కేంద్రాల ద్వారా అవసరమైన విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేరంగుల నారాయణ,అగ్రికల్చర్ ఏఓ చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ బంగారు వెంకటరమణ,చావిడి కిట్టన్న,రవికుమార్,పద్మనాభ,శివారెడ్డి,ఆది,ఎండి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# సదరం ధృవపత్రాల జారీ సమస్యలను పరిష్కరించాలి

**- బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కుమార్ వినతి**

మదనపల్లె (ప్రజా సీమ)

: అన్నమయ్య జిల్లా పరిధిలో (సదరం) వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీలో నెలకొన్న తీవ్రమైన సాంకేతిక సమస్యలు,స్లాట్ బుకింగ్ ఇబ్బందులు,సర్టిఫికెట్ల జాప్యాన్ని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బహుజన యువసేన (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎం అండ్ హెచ్ఓ) డాక్టర్ లక్ష్మీ నరసయ్యకి మంగళవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వర్ లోపాలు,డిజిటల్ సంతకాల ఆలస్యం కారణంగా అర్హులైన దివ్యాంగులు నెలల తరబడి సదరం సర్టిఫికెట్ల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని,దీంతో దివ్యాంగుల పింఛన్లు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహించడం,సర్వర్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం,సర్టిఫికెట్లను వెంటనే ఆన్‌లైన్‌లో జారీ చేయడం,దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దివ్యాంగుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అత్యవసరంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని బహుజన యువసేన (బీవైఎస్) తరపున పునీత్ కుమార్ కోరారు.



# మా భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయండి

**- పొన్నీటిపాళ్యం రైతన్నల విజ్ఞప్తి**

**- జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన**

మదనపల్లె (ప్రజా సీమ) :

ఎలాంటి సమస్యలు లేని తమ భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలంటూ మంగళవారం బాధిత రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మదనపల్లె మండలం,పొన్నీటీటిపాళ్యం గ్రామపంచాయతీలోని సర్వే నంబర్లు 42/2,43/2,45,49లలో 90 మంది రైతులకు 22.89 ఎకరాల వ్యవసాయ పొలం ఉందన్నారు.ఇందులో ఎన్ఆర్ఐ చలపతి నాయుడు అనే అతనికి 2.83 ఎకరాల భూమి ఉందన్నారు.ఈ భూములు పూర్తి సెటిల్మెంట్ ల్యాండ్ అని,అందరి పేర్లమీద ఆర్ హెచ్ రికార్డులు,రెవెన్యూ రికార్డులు ఉన్నాయన్నారు.సదరు మా భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు,1బి అడంగల్ మంజూరు చేయాలని గత రెండు సంవత్సరాలుగా సబ్ కలెక్టర్ల కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే భాగస్తుడైన ఎన్ఆర్ఐ చలపతి నాయుడు మాత్రం ఎవరికి పట్టాదారు పుస్తకాలు రానివ్వకుండా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తీవ్రజాప్యం చేస్తున్నాడన్నారు.రెవెన్యూ అధికారులు సైతం 89 మంది రైతుల అభ్యర్థనలను తోసిపుచ్చి,ఒక రైతు చేస్తున్న అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని వాపోయారు.రెవెన్యూ అధికారులు తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకొని మా భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి,విచారించి వెబ్ ల్యాండ్ 2 కింద రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వన్ బి అడంగల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులు నరసింహులు,రెడ్డెప్ప నాయక్,హనుమంత నాయక్,రాజబాబు,శశిరేఖ,వెంకటరమణ నాయక్,అలివేలమ్మ,రెడ్డమ్మ,లీలావతి,భాస్కర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ది

**రాజంపేట నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కాడే చెంచయ్య నాయుడు వెల్లడి**

**మిట్టపల్లిలో ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం**

సిద్ధవటం (ప్రజా సీమ) :

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాల మేరకు రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం మిట్టపల్లి గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కాడే చెంచయ్య నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకునే వారు ఉంటే తల్లుల ఖాతాలలో అమౌంట్ వేయడం జరిగిందని అలాగే శ్రీనిధి పథకం ద్వారా ప్రతి ఆడపడుచు రాష్ట్రంలో ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందివ్వడం, రైతులకు రైతు భరోసా, అందించడం జరిగిందని వారన్నారు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



ప్రజాసీమ

# ఏపీలో ఎన్ని ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు రాజ్యసభలో సానా సతీష్ బాబు ప్రశ్న

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల ) వినియోగాన్ని ప్రోత్సహించే క్రమంలో ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతుల అభివృద్ధి, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వ చర్యలు, వాటి నిర్వహణ, వినియోగ సామర్థ్యంపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సమాధానమిస్తూ, 2026 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 1,976 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. జిల్లాల వారీగా చిత్తూరు జిల్లాలో 233 స్టేషన్లతో అత్యధిక సంఖ్య ఉండగా, విశాఖపట్నం జిల్లాలో 169, ఎన్‌టీఆర్ జిల్లాలో 139, గుంటూరు జిల్లాలో 91, ప్రకాశం జిల్లాలో 90 స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపింది. కాకినాడ జిల్లాలో 74 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. అదేవిధంగా, 2024 జూలై 17న విడుదల చేసిన "ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్--2024" మార్గదర్శకాల ప్రకారం ఛార్జింగ్ స్టేషన్ల పర్యవేక్షణ, నిర్వహణ, సామర్థ్యాన్ని మెరుగుపరిచే చర్యలు అమల్లో ఉన్నాయని పేర్కొంది. ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం అవసరమైన స్థలాలను సంబంధిత సంస్థలే నిర్ణయిస్తాయని స్పష్టం చేసింది. ఇక 2026 మార్చి 31 నాటికి కాకినాడ జిల్లాలో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (దీఎజుూ) ద్వారా 74 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు నమోదు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే, ఖీూవీజు× పథకం కింద దేశవ్యాప్తంగా 60,962 ఎలక్ట్రిక్ వాహనాలు విక్రయించగా, వాటిలో ఆంధ్రప్రదేశ్‌లో 7,333 ఈవీలు విక్రయమైనట్లు తెలిపింది. పీఎం జు-ఙ=×ఎజు పథకం కింద రాష్ట్రంలో 14,965 ఈవీలు విక్రయించగా, అందులో కాకినాడ జిల్లాలోనే 1,217 ఈవీలు విక్రయమైనట్లు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది.



# డీఎస్సీ స్కాం ఆరోపణలపై వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల నిరసన ర్యాలీ

కాకినాడ జిల్లా(ప్రజా సీమ )

పిఠాపురం : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి శ్రీమతి వంగా గీత విశ్వనాథ్ సూచనలతో మంగళవారం కాకినాడ జిల్లాలో నిర్వహించిన వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల నిరసన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డీఎస్సీ నియామకాల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, వాటికి బాధ్యత వహిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.







# పిఠాపురంలో గ్రామ-నిర్దిష్ట బాలికల భద్రతా సమస్యల పరిష్కారం పై అవగాహన కార్యక్రమం

జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి గారి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ సిడిపిఓ మోకా శ్రీకళ ఆధ్వర్యంలో పిఠాపురం అర్బన్ గోల్డ్ మార్కెట్ సెంటర్ అంగన్వాడీ కేంద్రం నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగం (ఆధ్వర్యంలో గ్రామ-నిర్దిష్ట బాలికల భద్రతా సమస్యల గుర్తింపు, నివారణ మరియు పరిష్కారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.సత్యనారాయణమ్మ హాజరైనారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి మాట్లాడుతూ బాలికల భద్రతకు సంబంధించిన గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, పోలీసు శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. బాలికలు పాఠశాలకు వెళ్లే మార్గాల్లో భద్రత, బాల్య వివాహాల నిరోధం, లైంగిక వేధింపుల నివారణ, సైబర్ భద్రత, బాలల హక్కులు, పిల్లల రక్షణ చట్టాలు, వ్యక్తిగత భద్రత, ప్రమాద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లో అనుమానాస్పద సంఘటనలు, బాలలపై హింస, వేధింపులు లేదా బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ బాలల రక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యనారాయణమ్మ మాట్లాడుతూ బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం మరియు సమగ్ర అభివృద్ధి కోసం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు మరియు ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 112కి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యనారాయణమ్మ అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# పిఠాపురం నియోజకవర్గ రైతులకు శుభవార్త: ఏలేరు ఆయకట్టుకు రోజుకు 1000 క్యూసెక్కుల నీటి విడుదల

పిఠాపురం (ప్రజాసీమ )

:పిఠాపురం శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఏలేరు ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు తీరనున్నాయి. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులతో ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీ (ఐఏసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు.రైతాంగాన్ని ఆదుకునేందుకు ఏలేరు ఆయకట్టుకు రోజుకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఏలేరు ఆయకట్టు కింద ఉన్న ప్రతి చివరి ఎకరాకు సాగునీరు అందేలా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. నీటి వృధాను అరికడుతూ, సాగునీరు సక్రమంగా పంపిణీ అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ హరిప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ తుమ్మల బాబు, గోదావరి తూర్పు డెల్టా ఛైర్మన్ శ్రీ మురళశెట్టి సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే శ్రీ పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్, యు. కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ రావు అక్షయ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కాకినాడలో చౌక డిపోల్లో స్టీమ్ రైస్ పంపిణీకి శ్రీకారం





కాకినాడజిల్లా(ప్రజా సీమ)

దేశంలోనే తొలిసారిగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా చౌకధరల దుకాణాల్లో నాణ్యమైన స్టీమ్ రైస్ పంపిణీని కాకినాడ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రతి నెల జిల్లాకు సుమారు 9 వేల మెట్రిక్ టన్నుల స్టీమ్ రైస్ సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు.
రెండు రోజుల ఢిల్లీ పర్యటన అనంతరం ఆంధ్ర భవన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీడీఎస్ బియ్యం వినియోగంపై అధ్యయనం అనంతరం ప్రజలు ఎక్కువగా ఇష్టపడే స్టీమ్ రైస్‌ను పంపిణీ చేయాలని నిర్ణయించామని చెప్పారు. దీనివల్ల ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు బియ్యం పక్కదారి పట్టడాన్ని అరికట్టవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, వసతి గృహాల్లో ఇప్పటికే స్టీమ్ రైస్ విజయవంతంగా అమలు చేస్తున్నామని, అదే విధానాన్ని ఇప్పుడు ప్రజా పంపిణీ వ్యవస్థలో కూడా ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బాయిల్డ్ రైస్ ధాన్యం సేకరణ కోటాను మరో 20 వేల మెట్రిక్ టన్నులు పెంచేందుకు అంగీకరించిందని మంత్రి వెల్లడించారు. రైతుల నుంచి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందన్నారు. ఆగస్టు 1 నుంచి రాష్ట్రంలోని 130 రైతు బజార్లు, 500 ప్రత్యేక అవుట్‌లెట్ల ద్వారా బీపీటీ స్టీమ్ రైస్‌ను కిలో రూ. 52కు, గ్రేడ్-1 రా రైస్‌ను కిలో రూ. 50కు విక్రయించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో స్వర్ణ రకం బియ్యాన్ని కూడా కిలో రూ. 40కే అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలో రాష్ట్రంలోని 30 వేల చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి రేషన్ కార్డుదారుడికి 500 గ్రాముల నాణ్యమైన కందిపప్పు కూడా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తక్కువ ధరకే 70 రకాల నిత్యావసర వస్తువులు విక్రయించే లి'మీ మార్ట్'లిలను రాష్ట్రవ్యాప్తంగా 1000 కేంద్రాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి విశాఖ జిల్లాల్లో డిజిటల్ వాలెట్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలో ఆర్‌ఎఫ్‌ఐడీ ఆధారిత ట్రేస్ అండ్ ట్రాక్ వ్యవస్థను కూడా ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తామని వెల్లడించరు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 281 కోట్ల కేంద్ర నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి తెలిపారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు, సంస్థ ఎండీ ఢిల్లీరావు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న క్యాబినెట్ ఇన్వెస్టిచర్ సెరిమనీ

## - హాజరైన ఏజీఎం ఫణి కుమార్,ఆర్.ఐ ఆంజనేయులు

మదనపల్లె (ప్రజా సీమ) :

నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్,మదనపల్లె శాఖలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన క్యాబినెట్ ఇన్వెస్టిచర్ సెరిమనీ మంగళవారం అత్యంత వైభవంగా,ఉత్తేజపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన చిత్తూరు జోన్ ఏజీఎం ఫణికుమార్,రీజినల్ ఇన్‌చార్జ్ అంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. నాయకత్వం అనేది ఒక గౌరవప్రదమైన బాధ్యత అని,క్రమశిక్షణ,సేవాభావం,నిజాయితీ మరియు సమర్థతతో తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ పాఠశాలకు ఆదర్శంగా నిలవాలని వారు సూచించారు. అలాగే,లైఫ్ స్కిల్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుత భావం,కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్,హెడ్ గర్ల్,డిప్యూటీ హెడ్ బాయ్,డిప్యూటీ హెడ్ గర్ల్,జూనియర్ హెడ్ బాయ్, జూనియర్ హెడ్ గర్ల్,అలాగే అగ్ని,నాగ్,పృథ్వి,త్రిశూల్ హౌస్‌ల క్యాప్టెన్లుగా ఎంపికైన విద్యార్థులకు బ్యాడ్జ్‌లు,సాష్‌లు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపికైన విద్యార్థులందరికీ ముఖ్య అతిథులు అభినందనలు తెలియజేస్తూ తమ నాయకత్వ లక్షణాలను మరింత అభివృద్ధి చేసుకుని పాఠశాల ప్రతిష్ఠను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షఫీ,లైఫ్ స్కిల్స్ డిపార్ట్‌మెంట్,అధ్యాపక బృందం,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో లైఫ్ స్కిల్స్ డిపార్ట్‌మెంట్,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు విశేష కృషి చేశారు. విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తి,బాధ్యతాయుత భావం,సేవా దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ క్యాబినెట్ ఇన్వెస్టిచర్ సెరిమనీ అందరి ప్రశంసలు అందుకుంటూ విజయవంతంగా ముగిసింది.



ప్రజాసీమ

# డి ఎ డబ్ల్యూ కళాశాల లో మహిళా భద్రత పై అవగాహన



ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ వంశీనాథ్



ప్రొద్దుటూరు: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ వంశీనాథ్ ఆధ్వర్యంలో మహిళా, బాలికల భద్రత పై ప్రొద్దుటూరు డి ఎ డబ్ల్యూ కళాశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఎదుర్కొంటున్న సమస్యలు ఉంటే తెలియచేయాలని కోరారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు మరియు భద్రతా చర్యలు తీసుకోవాలని డి.ఎ.డబ్ల్యూ కళాశాల అద్యాపకులు, సిబ్బంది కి ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ వంశీనాథ్ సూచనలు చేశారు. అదేవిధంగా, విద్యార్థులలో అవగాహన పెంచే ఉద్దేశంతో సెల్ఫ్ డిఫెన్స్, బాల్య వివాహ నివారణ, మహిళా భద్రత, 'శక్తి' యాప్ వినియోగం, అత్యవసర సేవలైన డయల్ 112, 1090 మహిళా హెల్ప్‌లైన్ గురించి ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ వంశీనాథ్ ప్రత్యేక అవగాహన కల్పించారు. పోలీసు శాఖ విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ వంశీనాథ్ తెలిపారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.కరీముల్లా, ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్.ఐ రాఘవేంద్ర రెడ్డి, కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను ఆహ్వానించిన ఎన్జీవో నేతలు

**ప్రొద్దుటూరు జూలై 28 ప్రజా సీమ:**

ఏపీ ఎన్‌జీఓస్ కడప జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు శాసనసభ్యులు వరదరాజుల రెడ్డి ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, ప్రొద్దటూరు ఎన్‌జీఓ హోమ్‌లో 19 తేదీన నిర్వహించనున్న మెడికల్ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టీ. శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి. పద్మనాభరావు, రాజశేఖర్, ప్రొద్దటూరు తాలూకా అధ్యక్షులు రామసుబ్బయ్య, కార్యదర్శి ప్రమీల, సహా అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు నాగార్జున, వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి నారాయణరాజు, సుబ్బారాయుడు, సచివాలయ ఉద్యోగులు పీరయ్య, ఓంకార్ జిల్లా జెఎసి నాయకుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# వేల్పుచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది

**ప్రధాన మంత్రి పసల్ భీమా గురించి రైతులకి అవగాహన కల్పించిన ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి**

**ఎలినినో ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**

**ముద్దనూరు జూలై 28 ప్రజా సీమ:**

మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఇందులో ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రధాన మంత్రి పసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అన్నారు. వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా మరియు డి ఏ పి ఎరువులను ఎపి ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో కావాల్సిన యూరియా,డి ఎపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకుని వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే ప్రతి పథకాన్ని లబ్ది పొందాలి అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎలినినో ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించారు. బెట్ట పరిస్థితులు తట్టుకునే పంటలను సాగు చేయాలి అని కోరారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో అన్ని రకాల సేవలు అందించాలి అన్నారు. ప్రీమియం డబ్బులు గడువులోగా చెల్లించాలి అన్నారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన పంటలను




పరిశీలించి బెట్ట పరిస్థితులు రాకుండా పంటను కాపాడుకోవడానికి తగు నివారణ చర్యలు పాటించాలి అన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ వాసా శ్రీనివాసరావు మాట్లాడుతూ పశు పోషణలో తీసుకోవాల్సిన మెళకువలు గురించి రైతులకు వివరించారు. అధిక పాల ఉత్పత్తికి దోహదపడే విషయాలను రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,వి ఏ ఏ రెడ్డి భాష పకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ మరియు రైతులు పాల్గొన్నారు.

# ముఠాకక్షలు మానండి

**ఆత్మీయంగా జీవిద్దాం**

**మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం**

**ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగభూషణ్**

**రాజుపాళెం జులై 28:**

కడపజిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి రాజుపాళెం-పియస్ పరిధిలోని టంగుటూరు గ్రామములో వర్గకక్షలు మరియు సైబర్ నేరాలవల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీస్ కళా–జాగృతి ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ బృందం ఆధ్వర్యలో "మేలుకొలుపు" నాటక ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ నాగభూషణ్ మాట్లాడుతూ వర్గకక్షలకు దూరంగా ఉంటూ మీపిల్లలకు మంచి విద్య అందించాలని సూచించారు. ఆత్మీయంగా జీవిద్దాం- బిడ్డల బంగారు భవితకు బాటలువేద్దాం అని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగంలో మేలైన సేద్య విధానాల ద్వారా మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.రాజుపాళెం యస్.ఐ ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ వర్గకక్షలతో ఉన్నవారి జీవితాల్లో మార్పు కోసం నాటిక ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అలాగే పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 112, రహదారి భద్రత, సోషల్ మీడియా ఢ సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# డబ్బుల వివాదంతో మహిళ ఆత్మహత్యాయత్నం






**ప్రొద్దుటూరు జూలై 28 ప్రజా సీమ:**

డబ్బుల వివాదంతో ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ప్రొద్దుటూరు పట్టణంలోని బొల్లవరంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి సరళాదేవి, గోపాల్ అనే ఇద్దరు గత 8 సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సరళాదేవికి ఉన్న ఇంటిని విక్రయించి వచ్చిన డబ్బులతో కారును భాగస్వామ్య పద్ధతిలో కొనుగోలు చేసి వ్యాపారం చేద్దామని గోపాల్ డబ్బులు తీసుకున్నట్లు బాధితురాలు ఆరోపించారు. తీసుకున్న డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరగా గోపాల్ తన బంధువులతో కలిసి తనపై దాడి చేశారని, మరోసారి డబ్బుల కోసం అడిగినప్పటికీ అదే విధంగా దాడి చేశారని ఆమె వాపోయారు. దీంతో మనస్తాపానికి గురైన సరళాదేవి మంగళవారం సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యకు యత్నించారు. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# సేవే లక్ష్యం - రోటరీ ధ్యేయం 2025 -26
# సావనీర్ ఆవిష్కరించిన ఏఎస్పీ విభూ కృష్ణ

**ప్రొద్దుటూరు జూలై 28 ప్రజా సీమ:**

రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి కూర్పు చేసిన సేవే లక్ష్యం రోటరీ ధ్యేయం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ 2025 26 సావనీర్ ను ప్రొద్దుటూరు ఎస్డిపిఓ కార్యాలయంలో ఏ ఎస్ పి యు విభూ కృష్ణ ఐపీఎస్ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డీకే చదువుల బాబు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొవ్వూరు రమేష్ రెడ్డి పినాకిని జోన్ ఫాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురళీధర్ రెడ్డిల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 26వ సంవత్సరంలో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ద్వారా ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ మరియు రొటేరియన్స్ మరియు దాతలు అందరి సహకారంతో ప్రజలకు ఉపయోగకరమైన 35 సేవా కార్యక్రమాలను నిర్వహించడమే గాక సమాజాన్ని రోటరీకి పరిచయం చేయడం రోటరీ సేవలను సమాజంలోకి విస్తృతం చేయడం అభినందనీయమన్నారు. 2025 26 ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రొటేరియన్స్ నమ్మకంతో నా పైన ఉంచిన బాధ్యతలను నెరవేర్చే ప్రయత్నం చేశానని ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ చరిత్రలోనే మొదటిసారిగా సిబిఐటి కళాశాలలో యూనివర్సిటీ బేస్డ్ రోటరాక్ట్ క్లబ్ ను ఏర్పాటు చేయడం ప్రపంచ రోటరీ క్లబ్ చరిత్రలోనే మొదటిసారిగా రోటరీ క్లబ్ వ్యవస్థాపకులైన పాల్ హారిస్ పేరు మీదుగా పాల్ హారిస్ ఉగాది సాహిత్య పురస్కారాలను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. రోటరీ ట్రస్ట్ కార్యదర్శి బేపారి జాకీర్ అహమ్మద్ మాట్లాడుతూ 2025 26 సంవత్సరంలో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ యొక్క విశిష్టతను సమాజంలోకి విస్తృతంగా తీసుకెళ్లిన ప్రెసిడెంట్ మరియు సభ్యులందరినీ అభినందించారు ఈ సేవలలో నాకు కూడా అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గండ్లూరు శ్రీధర శర్మ ట్రెజరర్ దొంతు బాలాజీ రొటేరియన్స్ డాక్టర్ మహమ్మద్ అయూబ్ ఖాన్ కే రవి కుమార్ రెడ్డి షేక్ బాబా పాలగిరి ఖాదర్ బాషా వెంకటేశ్వర్లు వెంకటేశ్వర ప్రసాద్ సిబిఐటి రోటరాక్ క్లబ్ ప్రెసిడెంట్ చంద్రబాబు శ్రీకాంత్ రాఘవ శ్రీ నందన్ కార్తికేయ రెడ్డి ఫర్హాన్ ఎస్డిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma